మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 11 అక్టోబరు 2024 పేజీలు 8

## హన్వాడ మండలంలో జోరుగా బిజెపి సభ్యత్వాలు



**పాలమూరు, మేజర్‌న్యూస్:** బిజెపి నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. గురువారం హన్వాడ మండలం గుడిమల్కాపూర్, బుద్దారం గ్రామాలతో పాటు, మండల కేంద్రంలో మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

## వైభవంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం : ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్:** దసర ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ & బి అతిథి గృహం లో గురువారం నిర్వహించిన దసరా ఉత్సవ కమిటీ పత్రికా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ధార్మిక కార్యక్రము నిర్వహించాలి అని కోరారు. ధార్మిక కార్యక్రమాల్లో కమిటీ లకు ప్రాధాన్యం ఇవ్వాలి. దసరా నుంచే కొత్త ఒరవడికి నాంది పలుకుదాం. వేదిక మీద రాజకీయ ప్రసంగాలు చేయకుండా చూడాలి అని ఎమ్మెల్యే హితవు పలికారు. ఈ సారి దసరా ఉత్సవాలకు ఓ ప్రత్యేక సంతరించుకుంది అని, ఎన్నో సంవత్సరాలుగా జిల్లా పరిషత్ మైదానంలో దసరా ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించేవారమని, ఈ ఉత్సవాలలో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం జరిగేదని, జిల్లా పరిషత్ మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి పార్కింగ్ ఏరియా కావడమే కాకుండా అక్కడ నిర్మాణపు పనులు జరుగుతున్న సందర్భంగా గత సంవత్సం నుంచి ఈ వేడుకలు జిల్లా పరిషత్ మైదానంలో జరుపడం లేదని ఆయన చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తొక్కిసలాట లాంటివి

మిగతా 2లో

## గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయం

- సన్న వడ్లు పండించిన ప్రతి రైతుకు క్వింటాల్ కు రూ : 500 బోనస్ చెల్లిస్తాం
- ఖిల్లాగణపురం, పెద్దమందడి మండలాలకు కొత్తగా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఏర్పాటు చేస్తాం
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను అభివృద్ధి చేసి ..వ్యవసాయాన్ని పండగలా మారుస్తాం
- ఖిల్లా గణపురం మండల పర్యటనలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయమే నని అభివృద్ధి పేరుతో అవినీతి సామ్రాజ్యాన్ని నడిపారని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి అన్నారు రాష్ట్రంలో సన్న వడ్లు పండించిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా క్వింటాల్ కు రూ 500 బోనస్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు గురువారం ఖిల్లా గణపురం మండలంలోని వివిధ గ్రామాల లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమందడి,ఖిల్లా ఘణపురం మండలాలతో నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీ ఏర్పాటుడిజిటల్ కార్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల సుస్థిర,సమగ్ర అభివృద్ధే పరమావధిగా పాలన చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల లో ఎమ్మెల్యే.ఉమ్మడి మహబూబ్ నాగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి పలు కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నారు. ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ,సహకార పరపతి సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. వెంకటాం పల్లి గ్రామంలో సాగర కమ్యూనిటీ భవనం ఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు.మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు.దేశం గొప్ప పరిశ్రామిక,సామాజిక వేత్త



మిగతా 2లో

## జడ్చర్ల అభివృద్ధికి రూ.22.94 కోట్లు

- రూ.14 కోట్లతో వర్షపునీటి కాల్వల నిర్మాణాలు
- 27 వార్డుల్లోనూ డ్రైన్లు, సిమెంటు రోడ్లు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాల్టీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ.22.94 కోట్లను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ అర్బన్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించామని గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల మున్సిపాల్టీలో అభివృద్ధికి అత్యవసరమైన పనులకు నిధులు కావాలని తాను రూ. 22.94 కోట్ల కు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించగా ప్రభుత్వం వాటిని యధాతథంగా మంజూరు చేసిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. జడ్చర్లలో వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు ప్రవహించడానికి అనువైన డ్రైనేజీ వ్యవస్థలేని కారణంగా వర్షపునీరంతా రోడ్లపై నిలబడిపోయే పరిస్థితి ఉందని ప్రస్తుతం మంజూరైన ఈ నిధులలో రూ. 14 కోట్లతో వర్షపు నీరు ప్రవహించే డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేవీ థియేటర్ నుంచి కిష్టారెడ్డి లాండ్ వరకూ, వీరశివాజీ నగర్ నుంచి లారీ అసోసియేషన్, వ్యాపారసంగం నుంచి వీరశివాజీ నగర్, ఖబరస్థాన్ నుంచి వంశీహాస్పిటల్, వంశీహాస్పిటల్ నుంచి ఖలీల్ ఆటో ఎలక్ట్రికల్స్ వరకూ ఈ డ్రైన్లు నిర్మిస్తామన్నారు. అలాగే పోచమ్మగుడి చెరువు నుంచి పాత బస్టాండ్ రోడ్డు, ఓల్డ్ బస్టాండ్ రోడ్డు నుంచి గౌడ ఫంక్షన్ హాల్, లక్ష్మీనగర్ కాలనీ నుంచి శ్రీనివాసనగర్, చర్చ్ నుంచి ఊర చెరువు, కావేరమ్మపేట సర్వీస్ రోడ్ నుంచి ఊరచెరువు వరకూ కూడా వర్షపు నీరు ప్రవహించే పెద్ద డ్రైన్లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఈ తొమ్మిది డ్రైన్ల నిర్మాణం పూర్తయితే జడ్చర్ల పట్టణంలో వర్షపునీరు రోడ్లపై నిలబడి ప్రజలు ఇబ్బందులు పడే దుస్థితి ఉండదన్నారు. అలాగే 1 నుంచి 27 వరకూ ఉన్న మున్సిపల్ వార్డుల పరిధిలో మురికినీటి కాల్వలు, సిమెంటు రోడ్లను రూ. 7.44 కోట్లతో నిర్మిస్తామని వివరించారు. ఇది కాకుండా అసంపూర్తిగా ఉన్న జడ్చర్ల మున్సిపాల్టీ భవన నిర్మాణాన్ని రూ.1.50 కోట్లతో పూర్తి చేస్తామని తెలిపారు. జడ్చర్ల పట్టణాభివృద్ధికి నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## నేడు సీసీ కుంటకు మంత్రి కోమటిరెడ్డి రాక

- ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ,మండలంలోని ధమగ్నాపూర్ గ్రామ సమీపంలోని ఎర్రగట్టు వద్ద 20 ఎకరాలలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేస్తూ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుక్రవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే జి మధుసూ దన్ రెడ్డి, ఇతర అధికారులు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థలాన్ని పరిశీలించారు. మండలానికి మంత్రి రానున్నడంతో ఏర్పాట్లను వారు పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండలానికి రానున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



## హన్వాడ మండలంలో జోరుగా బిజెపి సభ్యత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపి డికె అరుణ మాట్లాడుతూ సభ్యత్వాల నమోదుపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఆమె 100 శాతం సభ్యత్వాలను నమోదు చేయించిన నాయకులకు సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యలర్తలు ప్రజల్లో ఉండి పనిచేయాలి, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా ఇక్కడ అభివృద్ధి జరగలేదు. అని ఆరోపించారు. లోకల్ బాడీస్ లో మనం గెలవాలంటే ప్రతి కార్యకర్త 100 సభ్యత్వాకు తప్పనిసరిగా చేయించాలి. వచ్చే రోజుల్లో పార్టీ పదవులు కావాలంటే సభ్యత్వాలు పెంచాలి. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సభ్యత్వాలు పెంచాలని సూచించారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం : ఎమ్మెల్యే యెన్నం

(మొదటి పేజీ తరువాయి)

జరుగకుండా, విశాలమైన ప్రాంగణంలో దసరా ఉత్సవాలు జరుపుకోవాలని దసరా ఉత్సవ కమిటీలో నిర్ణయం తీసుకున్నామని, ఆ నిర్ణయానికి కట్టుబడి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఈ దసరాఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ మరియు మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయం తో పనిచేసి ఘనంగా దసరా ఉత్సవాలు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తారని ఆయన చెప్పారు. అతిథులు ఎవరు కూడా వేదిక మీద రాజకీయ ప్రసంగాలు చేయకుండా సూచించాలని ఆయన కోరారు. సమన్వయంతో ఉత్సవాలు వైభవంగా జరిగేందుకు సహకరించాలని, ధార్మిక కార్యక్రమాల్లో ఏ వ్యక్తి, ఏ రాజకీయ పార్టీ ప్రమేయం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ దసరా ఉత్సవాలు కొత్త ఒరవడికి నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దసరా ఉత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, బురుజు సుధాకర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్ రావు, చంద్రయ్య ,కె.ఎస్ రవికుమార్, అంజయ్య, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మోహన్ యాదవ్, మాల్యాద్రి రెడ్డి , లక్ష్మికాంత్ సారంగి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ ఏడవ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి జోగులాంబ గద్వాల ఏడవ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాష్టమి సందర్భంగా, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం జరగిన ఆయుధ మరియు వాహన పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దసరా పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు ఎస్పీలు రాములు, సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శ్రీనివాసులు, అప్పయ్య, గాంధీ, కృష్ణయ్య, రమేష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాపన్ పల్లి లో దసరా నవరాత్రి ఉత్సవలు



**దామరగి ద్ధ మేజర్ న్యూస్ :** బాపన్ పల్లి లో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టరు. మహిళలతో కలిసి బతకమ్మ సంబరాల్లో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంతోష్. గజలప్ప. వెంకటేష్. బస్వరాజు గౌడ్ నారాయణ . రంగయ్య గౌడ్. మహిళలు పాల్గొన్నాను.

# గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయం



(మొదటి పేజీ తరువాయి)

రతన్ టాటా చనిపోవడం బాధకరమన్నారు. మృతి పట్ల నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమగ్రాభివృద్దే పరమావధిగా పాలననందిస్తున్నామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. వనపర్తి నియోజకవర్గం లో సుమారు నాలుగు లక్షల జనాభా,దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారుపెరుగుతున్న జనాభాకానుగూణగంగా రైతుల సౌకార్యార్థం ఖిల్లా ఘనపురం,పెద్ద మందడి మండలలాలకు మరో వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సుముఖత చూపారని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ని నిరవేరుస్తు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామన్నారు. మహిళలను కోటీశ్వరూలుగా చేయాలనీ,మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ్ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన లో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాద్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు. గత పదేళ్ల పాలనలో బీఅర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదని,కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురలీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 శాతం రిజర్వేషన్లు ఆర్థికంగా వెనుకబడ్డ అన్ని కులాల ప్రజలకు అందించాలి : బిసి జాగృతి సేన



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో ని అంబేద్కర్ భవన్ లో విలేకరుల సమావేశం లో బిసి జాగృతి సేన వ్యవస్థాపకఅధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అగ్రకులాల ప్రజలు ఏడు శాతంకు మించి లేరని అందులో రెండు శాతంకి మించి పేదలు లేరని విద్యా ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారని, సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు 10 శాతం రిజర్వేషన్లు ఆర్థికంగా వెనుకబడ్డ అన్ని కులాల ప్రజలకు సమానంగా అందించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చెపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోటీ పరీక్షలలోఎక్కువ మార్పులు వచ్చిన బీసీ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాలకు ఉద్యోగాలు కల్పించడం పై రిజర్వేషన్లపై వ్యతిరేకంగా మాట్లాడే అగ్రకులాల నాయకులు నోరు విప్పాలని డిమాండ్ చేశారు. తమిళనాడు బీహార్ లాంటి రాష్ట్రాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదని తెలంగాణ రాష్ట్రంలో సబండ కులాల గణన చే పట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలని డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు చేయకుండా కట్టడు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనరల్ కోట కింద మెజార్టీ విద్యా ఉద్యోగాలలో మెజార్టీ స్థానాలు అగ్రకులాల వారే కైవసం చేసుకుంటున్నారని, 60 శాతం పైగా ఉన్న బీసీల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల 10 శాతం అమలు కావడం లేదని, బీసీలు ఒక ప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే పట్టణ ప్రాంతాల్లో అయితే రెండు లక్షల లోపు, గ్రామీణ ప్రాంతంలో అయితే లక్షణాలలోపు సంవత్సరాల ఆదాయం ఉండాలని కట్టడి చేస్తున్న ప్రభుత్వం 8 లక్షలు లోపు ఆదాయం ఉన్న అగ్రకులాల వారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కు ఎలా అర్హులని 8 లక్షలవార్షిక సంవత్సర ఆదాయం ఉన్న వ్యక్తులు పేదవారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 50 సంవత్సరాలుగా బీసీ కులాలగణన చేపట్టాలని, విద్యా ఉద్యోగ,ఉపాధి, ఆ ర్ధిక,రాజకీయ పారిశ్రామిక, రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా నినాదిస్తున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు సీలింగ్ విధానానికి విరుద్ధంగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అది శాతం ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ బీసీ జాగృతి సేన నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు కుర్మయ్య, ఉపాధ్యక్షులు గణేష్,ఆనంద్ కుమార్, నగేష్, పొన్నయ్య, బాలరాజ్, బీమ్ రాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు

### - దివిటిపల్లిలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** చిన్నారులు విద్యపట్ల ఆసక్తి చూపి క్రమశిక్షణతో చదువుకుంటేనే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం దివిటిపల్లిలో డా।। బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బేడ బుడగ జంగం కమ్యునిటీకి అండగా నిలిచి, మీ హక్కుల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చూస్తే ఒక చేతిలో పుస్తకం ఉండగా ఇంకో చెయ్యి మన లక్ష్యాన్ని చూపిస్తుందని అయన అన్నారు. స్వాతంత్ర్య వచ్చినప్పటికి గిరిజనులు అన్నింట్లో కూడా చాలా వెనకబడి ఉండేవారని, కానీ, వారు చదువును నమ్మి ఈనాడు ఉన్నతమైన పదవులు పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. చదువు ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, మీ పిల్లల యొక్క భవిష్యత్తు కోసం కనీసం డిగ్రీ వరకు చదివించేటట్టు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు సాధించడమే ముఖ్యం కాదని నలుగురికి ఉపాధి కల్పించే విధంగా మన పిల్లలు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, రాష్ట్ర బేడ బుడగ జంగం అధ్యక్షులు కోడుకంటి నర్సింహులు, జిల్లా అధ్యక్షులు సిరిగిరి శ్రీను, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మురళి, ఆంజనేయులు, మన్నెం, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు



**లింగాల, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు సూచనలతో మండల పరిధిలోని మానాజీపేట, వల్లభాపూర్, రాంపూర్, బాకారం, దత్తారం ఆయా గ్రామాలలో ఐదు మంది సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పాలనలోనే ప్రజలకు సత్వరమైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పార్టీ తరపున వారిదిగా పనిచేసేందుకు ప్రతి గ్రామంలో ఐదు మంది సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సామాజిక వర్గాల సమీకరణలను పరిగణలోకి తీసుకొని సభ్యులను నియమించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో పక్కాగా ఆరు గ్యారెంటీ ల అమలు చేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల అందేలా చూసుకునే బాధ్యత ఇందిరమ్మ కమిటీలపై ఉందన్నారు. ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, రాజు నాయక్, చెంచేటి శివ, వినోద్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పదవులు శాశ్వతం కాదు అని.. మున్సిపల్ అధికార్లది ఫ్లెక్సీల తొలగింపులో ద్వంద వైఖరి

### - మాజీ మంత్రి ఫ్లెక్సీలు ఒక్కరోజులో తొలగించిన వారు మిగతా ఫ్లెక్సీల తొలగింపులో తాత్సారం

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పలుస.రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఒక్కరోజులో తొలగించిన ప్రజాప్రతినిధులు, అధికారులు వారాలు, వారాలుగా నేడు ఫ్లెక్సీలు ఉన్న పట్టించుకోకపోవడం తీవ్ర అక్షేపిణీయం అన్నారు. ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకురాగా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని తెలిపారు. ఏటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలని రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు. గతములో మేము కూడా ఛైర్మెన్ గా పనిచేసామని ఎప్పుడు ఇటువంటి కక్ష్య పూర్తి చర్యలకు పాల్పడలేదని అన్నారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదు అని అధికారులు నియమ నిబంధనలు పాటించాలని లేకుంటే రాబోవు కాలంలో ఇబ్బందులు ఎదుర్కుంటారు అని వారు హెచ్చరించారు.

## దివికేగిసిన దిగ్గజం రతన్ టాటా

### - ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి



**మదనాపురం మేజర్న్యూస్:** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణం యావత్ భారతాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది అని ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు అన్నారు. గొప్ప వ్యాపారవేత్తగానే కాకుండా సమాజ సేవకుడిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టాటా కంపెనీ స్థాపించి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన మహానుభావుడు. టాటా మరణం దేశానికి పూడ్చలేని నష్టాన్ని మిగిల్చిందని, అలాంటి గొప్ప వ్యక్తిని మరల చూడలేమని వారి దేశానికి చేసిన సేవలు మరువలేనివి, అలాంటి మహానుభావులను మనం నిత్యం స్మరించుకోవాలి. మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.వారి ఆత్మకు శాంతి కలగాలని మనసారా ఆ దేవుని ప్రార్థిస్తున్నాము. ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందిమల్ల శ్రీనివాసులు, గూడూషా, మహేష్, కిరణ్, దొరబాబు, బాలేమియా, అశోక్, మొగిలన్న, రవి, బాలరాజు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ను సత్కరించిన రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ జే.యం మిషేక్



**కొత్తకోట మేజర్న్యూస్:** పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించు రక్తదాన కార్యక్రమం అక్టోబర్ 21జిల్లా హెడ్ కోటర్లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను జిల్లా రెడ్ క్రాస్ యూనియన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అందుకు ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ ఎందరో ప్రాణాలను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరు రక్తం దానం చేసే విధంగా అవగాహన కల్పిస్తూ మంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ జేయం మిషేక్ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్ , రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ జేయం మిషేక్ , యం.సి మెంబర్స్ గోనూరు యాదగిరి జిల్లా రెడ్ క్రాస్ యూత్ కమిటీ మెంబర్ శ్యామ్ , కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగసానిపల్లి గ్రామంలో ముసలి కలకలం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో బోయ నరసింహ అనే రైతు వరి పొలంలో ఒక ముసలి కలకలం లేపింది.రైతు నరసింహ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో వరి పొలానికి పురుగు మందును పిచికారి చేయడానికి వెళ్ళగా పొలంలో ఒక ముసలి కనబడింది. నరసింహ వెంటనే సమీపంలో ఉన్న తన సోదరులను పిలిచాడు.వారి సహాయం తొ ముసలిని తాళ్ళతో బంధించారు. జూరాల కాలువ పొలం సమీపంలో ఉండడం చేత దానిలో నుంచి పొలంలోకి వచ్చి ఉండవచ్చు అని రైతు తెలియజేశాడు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు తీయజేయగా వారు అక్కడికి చేరుకొని ముసలిని తీసుకువెళ్ళారు.

### నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చేందుకు

## లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లాలోని నిరక్షరాస్యులనుఅక్షరాస్యులుగా మార్చేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలక్టర్ ఛాంబర్ లో వయోజన విద్యా అధికారి, విద్యా అధికారి, డి.పి. ఒ, మున్సిపల్ కమిషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ, డిఎంహెచ్వో మరియు ఇంటర్మీడియట్ అధికారులతో వయోజవ విద్య పై సమీక్ష నిర్వహించారు. 15 సంవత్సరాల వయస్సు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం న్యు ఇండియా లిటరసీ ప్రోగ్రాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇందులో భాగంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు వాలంటీర్లను, నిరక్షరాస్యులను మ్యాచింగ్ బ్యాచింగ్ చేయాలని సూచించారు. 7వ, ,8వ, ,9వ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ కుటుంబంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చాలి. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన స్వయం సహాయక సంఘాల సభ్యులు కనీసం ఐదు నుంచి పదిమంది నిరక్షరాస్యులను తీసుకొని అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు తమ కుటుంబంలో ఉన్న నిరక్షరాస్యులను, ఇంటిపక్కల ఉన్న నిర్క్షరాస్యులను ఈచ్ వన్ టీచ్ వన్ అనే కాన్సెప్ట్ తో నిరక్షరాస్యులకు కనీస విద్యాభ్యాసం చేయించాల్సి ఉంటుంది అన్నారు. వనపర్తి జిల్లాలో 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులు దాదాపు 17వేల పైచిలుకు ఉన్నారని వారిని కనీస విద్యాభ్యాసాలు నేర్పించి అక్షరాస్యులుగా మార్చి వంద శాతం అక్షాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వయోజన విద్యా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, డి.పి. ఒ సురేష్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, డి.ఆర్ డి ఎ అరుణ, మహానంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రశాంతత జీవనం గడిపేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### - వి రజని లోక్ అదాలత్ జిల్లా కార్యదర్శి




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మానసిక ప్రశాంతత తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజిని అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు జరిగింది .ఈ సదస్సు గురించి ఆమె మాట్లాడారు సమాజంలోని ప్రజలు ప్రశాంతత జీవనం గడిపేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు సూచించిన మార్గాన్ని అవలంబించాలని చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వివిధ అంశాలపై లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సును స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని వివరించారు .ప్రజలు చైతన్యమై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి. రవికుమార్ మాట్లాడుతూ చట్టాలను ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే ఇతరులకు వీటి పట్ల ఆసక్తి పెంచాలని సూచించారు సాధించాలన్న తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి మానసిక వైద్యురాలు పుష్పలత మాట్లాడుతూ ప్రతినిత్యం వివిధ పనుల్లో ఉండే మనం మానసిక ఒత్తిడికి గురి కాకూడదని చెప్పారు శారరికా శ్రమ, వ్యాయామం, నడక వంటి అలవర్చుకుంటే కొంత వరకు ఒత్తిడిని తట్టుకునే అవకాశం ఉందన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి కావలసిన సరిపడా నిద్ర, పౌష్టికాహారం, ప్రధానమని వివరించారు. ఆలోచనలను ,భయ ఆందోళనలను అదుపులో పెట్టుకోవాలని, చేస్తున్న పనుల్లో సంతృప్తి పొందాలని, అనాలోచిత విధానాలను విడనాడాలని తద్వారా సమతుల్య ఆరోగ్యం అలవబడుతుంది అన్నారు. మానసిక ఇబ్బందులతో ఉండే వారికోసం ప్రభుత్వం వారికి అవసరమయ్యే సూచనలను సలహాలను ఇచ్చేందుకు ప్రత్యేకంగా14416 టోల్ ఫ్రీ నెంబర్ ప్రవేశపెట్టింది అన్నారు .24 గంటలు అందుబాటులో ఉండే ఈ నెంబర్ అవసరమైన వారు సంప్రదించి వినియోగించుకోవాలని సూచించారు .ఈ సదస్సులో న్యాయమూర్తులు బి.రవి కుమార్, వై .రజిని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసులు ,మల్లేష్, న్యాయవాదుల కోర్టు సిబ్బంది ,లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2-శాతం లేనివాళ్ళకు 10 -శాతం రిజర్వేషన్లా..?

### - బీసీ జాగృతి మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఏడు శాతం లేని అగ్ర కులాల్లో రెండు శాతం కూడా నిరుపేదలు లేరని, అలాంటివారికి విద్యా ఉద్యోగ రంగంలో 10 శాతం రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారని, ఇది సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని బిసి జాగృతి సేన మండలప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మికవిభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ మండిపడ్డారు. జడ్చర్ల పట్టణంలోని మండలవిద్యా వనరులకేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన మండల నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 10శాతం రిజర్వేషన్లు ఆర్థికంగా వెనుకబడ్డ అన్ని కులాల ప్రజలకు సమానంగా అందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ లు అమలు చేయకుండా కట్టడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనరల్ కోట కింద విద్యా ఉద్యోగాలలో మెజార్టీ స్థానాలు అగ్రకులాల వారే కైవసం చేసుకుంటున్నారని, 60 శాతం పైగా ఉన్న బీసీల కేవలం ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయని, 10 శాతం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సబ్బండ కులాల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండలకార్యదర్శి సురభి రఘు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, రాములు, శివ శంకర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల భగవంత్ రెడ్డి సేవా సమితి, గ్రామీణ భాగస్వామ్య సంస్థ వీఐపీ వారి ఆధ్వర్యంలో వయో వృద్దుల సమావేశం




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో కోట్ల భగవంత్ రెడ్డి సేవా సమితి మరియు వీఐపి సంస్థ వారి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో గ్రామంలోని అరవై సంవత్సరాల పైబడిన వృద్ధులు 150 మంది పాల్గొన్నారు..ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాలలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడానికి గ్రామీణ భాగస్వామి సంస్థ మరియు భగవంతు రెడ్డి సేవా సమితి వారు వృద్ధుల నుండి సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ను ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సమావేశం లో వృద్ధులు తమ సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి భగవంతు రెడ్డి సేవ సమితి చైర్మన్ రాందేవ్ రెడ్డి గారు మాట్లాడుతూ వృద్ధులు ఆరోగ్యపరంగా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను వారి సంతానం సమస్యలను తీర్చాలని వారి శేష జీవితం ఆనందంగా సుఖమయంగా సాగాలని అందుకు వారి వారసత్వం,యువకులు ముందుకు రావాలని మాట్లాడం జరిగింది అదే విధంగా వృద్ధాప్యం శాపం కాదు అది జీవితంలో ఒక భాగం మనస్సు ను ఉల్లాసంగా ఉంచుకోండి జీవితాన్ని అనుక్షణం ఆస్వాదించండి అనీ వృద్ధులంటే ఓడలిన శరీరం నెలకు ఒకసారి తీసుకునే పెన్షన్దారులు కాదని భావితరాలకు అనుభవాల నిధి అనీ మా జీవిత మార్గ నిర్దేశకులని మాట్లాడడం జరిగింది..అదే విధంగా వీఐపీ సంస్థ చైర్మన్ నాగేంద్ర స్వామి మాట్లాడుతూ వృద్ధులకు సంబంధించిన అన్ని రకాల సమస్యల పట్ల వీఐపి సంస్థ ముందు ఉంటారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,బుచ్చన్న, వల్లపు రెడ్డి,గోపన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కమ్మరి రామాచారి, పల్లమరి కురుమన్న, నక్క కొండన్న గౌని జనార్దన్ రెడ్డి, జి,రవి, రాంరెడ్డి,వెంకట్ రెడ్డి,ఉప్పరి బాబు, రాములు రత్నమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు దర్శనం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారు శ్రీ దుర్గా దేవి మాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి గురువారం రోజు దుర్గామాతగా అలంకరణ గణపతి పూజ నవగ్రహ పూజ పంచామృత అభిషేకం అష్టదిక్పాలన పూజ హెూమం సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో హెూటల్ కోదండం దంపతులు కూర్చున్నారు పూజారులు రంగాచార్యులు గోపాలాచార్యులు రాఘవేంద్రచార్యులు ఉన్నారు.

## దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం



**అమరచింత, మేజర్ న్యూస్:** దేవి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా గురు వారం అమరచింత మున్సిపాలిటీలో భక్తు లు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. అమరచింత పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ లో వెలసిన శ్రీ కాళికాదేవి ఆలయంలో దుర్గాదేవి అవతారంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేటట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఎనిమిదవ రోజు దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవికి మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో లక్ష్మీ గణపతి హెూమంను నిర్వహించారు. ఈ హెూమ పూజలలో పురపాలక చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులు, సూర్యలక్ష్మి డిగ్రీ కాలేజీ నారాయణపేట ప్రిన్సిపాల్ కొట్టం సుదర్శన్ రెడ్డి, ఉమాదేవి లు, సిల్వరి గోపాల్ ఇందిరమ్మ దంపతులు పూజలను నిర్వహించారు. అలాగే పట్టణంలోని విఘ్నేశ్వర భవాని నగర్ లో నెలకొల్పిన దుర్గాదేవి మంటపంలో మహాలక్ష్మి అవతారంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేటట్టు ఏర్పాటు చేశారు. శివాజీ నగర్, జగన్ వాడ, అంబా భవాని నగర్లలో నెలకొల్పిన దుర్గామాతకు భక్తులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాళికాదేవి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు క్యామ రాములు, తాటికొండ రమేష్, మాగనూరు రాజు, ఎర్ర సత్యనారాయణ, తిరుమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

### *అన్నదానం కార్యక్రమం నిర్వహించిన యువకులు*



**రేవల్లి మేజర్ న్యూస్ :** తలుపునూరు గ్రామంలో దేవీ నవరాత్ర ఉత్సవాలలో లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఆలయం దగ్గర వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను యువకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయం దగ్గర అన్నదానం నిర్వహించడం జరిగింది అని వీర శివాజి యూత్ అధ్యక్షుడు భీముడు తెలిపారు.



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రత్యేకంగా పూజలుఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన దుర్గామాతను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు దుర్గ మాతకమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి ఆధ్వర్యంలో గురువారం ఎనిమిదవ రోజు శ్రీ దుర్గా దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటి రంగయ్య గుంటి లక్ష్మమ్మ దంపతులు పూజలు చేశారు మహిళలు అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీకాంత్ శర్మ నిర్వాహకులు గ్రామ పెద్దలు దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



**అమ్రాబాద్ మేజర్న్యూస్ :** శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో 8 వ రోజు అమ్మవారి అలంకరణ శ్రీ మహా దుర్గాదేవి అలంకరణలో పూజలు అందుకోవడం జరిగింది పూజలు చేసిన భక్తులు మిరియాల సందీప్ గిరి లక్ష్మణ్ గౌడ్ నోముల పరమేష్ గౌడ్ ఎలిజాల కృష్ణయ్య ముష్టిపల్లి సైదులు పద్మ వారి కుటుంబ సతి సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేసిన సందర్భంగా వారికి దేవాలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది భక్తులు పూజ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.

## 8వ రోజు దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చిన వాసవి మాత





**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి. గురువారం 8వ రోజు వాసవి మాత అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శమిచ్చారు, ఉదయం ప్రాతః కాల పూజలతో మొదలుకొని అభిషేకం ప్రత్యేక పూజలు, దంపతులచే సామూహిక కుంకు మార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, అదేవిధంగా ఆలయ ప్రాంగ ణంలో ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణచేసి, చండీ హెూమం నిర్వహించారు. దేశోపద్రవాలు శాంతించడానికి, గ్రహాల అనుకూలతకు, భయభీతులు పోవడానికి, శత్రు సంహారానికి, శత్రువులపై విజయం సాధించడాని చండీ యాగం చేస్తారు. వీటిలో నవ చండీ యాగం చేస్తే వాజపేయం చేసినంత ఫలం వస్తుందట, 40 మంది జంటలచే చండీ హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు, అదేవిదంగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ, భక్తులకు బోజన ప్రసాదం ఏర్పాటు చేశారు, సాయంత్రం మహిళలచే దాండియా కోలాటాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, అవోప అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు ఉన్నారు.

## తంగేళ్ల భాను ప్రకాష్ రెడ్డి స్మారకార్థం : ఉమ్మడి మిడ్జిల్ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్ర పరిధిలో బాదేపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తంగెళ్ల అల్వాల్ రెడ్డి కుమారుడు తంగేళ్ల భాను ప్రకాష్ రెడ్డి స్మారకర్థం ఉమ్మడి మిడ్జిల్ మండల వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు మిడ్జిల్ జడ్పీ హై స్కూల్ గ్రౌండ్‌లో గురువారం రోజు ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు, ఆటలలో రాణించాలని ఎంతో ప్రేమగా ,ఆదర అభిమానాలు ప్రదర్శించే మా కుమారుడు మా మద్యలో లేకుండా దూరం కావడం చాలా బాధగా ఉందన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు మల్లేష్ ,శివ,బాలు తంగేళ్ల భాను ప్రకాష్ ఆత్మ శాంతి కొరకు టౌర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దసరా సందర్భంగా క్రీడాకారులు పాల్గొని గెలుపు ఓటములు సహజంగా తీసుకొని పండగ వాతావరణం లో ఆడాలి అన్నారు.మొదటి బహుమతి 6500/-,రెండవ బహుమతి 3500/- ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎంపీటీసీ మొహమ్మద్ గౌస్ ,మిడ్జిల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మేడిపల్లి బాల్ రెడ్డి,సంపత్ కుమార్, ఈదమ్మా దేవాలయం చైర్మన్ శంకర్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి , జహంగీర్, ఉస్మాన్,అశోక్ ,బుచ్చయ్య, బాలయ్య, నర్సింలు, రాం గౌడ్, పర్వతాలు, రాము,నిస్సార్ క్రీడాకారులు, అఖిలపక్షం నాయకులు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలి

### - ఇందిరా మహిళా శక్తి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లేఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు.సమావేశంలో వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో వాసవి మాత -వైభవోపేతంగా చండీయాగం





**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు వాసవి కన్యకా పరమేశ్వరి మాత దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశేష పూజా కార్యక్రమంలో పలువురు దంపతీయుతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఆలయానికి విచ్చేసిన జిల్లా వైద్య అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ప్రసాద్ దంపతులను ఆలయ అర్చకులు హరిబాబు ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు మరియు ఉత్సవ కమిటీ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొనగా ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన చండీయాగంలో సుమారు 40 మంది జంటలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పూర్ణాహుతితో పూజా కార్యక్రమాలను ముగించగా ఆలయ అర్చకులు పూజలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది భక్తులు తీర్థప్రసాదములను భోజనాన్ని స్వీకరించారు అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాస్టర్ బంగారు బాబు ఆధ్వర్యంలో శ్రీరక్ష కోలాట బృందం బతుకమ్మలు మరియు కోలాటాలను ప్రదర్శించారు అనంతరం మాయ దృశ్య రూపాన్ని ప్రదర్శించారు.

## శ్రీగిరి శిఖరంపై శ్రీసరస్వతి దేవిగా అంబా భవాని మాత



**కొత్తకోట మేజర్ న్యూస్ :** దసరా దేవి శరన్నవరాత్రి మహెూత్సవలలో భాగంగా శ్రీగిరి శిఖరంపై అంబా భవాని అమ్మవారు శ్రీసరస్వతీదేవి అలంకారముతో భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం అమ్మవారి జన్మనక్షత్రం మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా శక్తిస్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవికీ శరన్నవరాత్ర ఉత్సవాలలో మూలానక్షత్రం రోజున వాగ్దేవతా మూర్తి అయిన సరస్వతీ అవతారం అలంకరించబడుతుందని ఆలయ నిర్వాహకులు గురు స్వామి మందడి సుదర్శన్ , శివానంద స్వాములు అన్నారు. ముందుగా భక్తులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకించి కుంకుమ పుష్పార్చనలు చేసి దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ సరస్వతీదేవిని సేవించడం వలన విద్యార్థినీ విద్యార్థులకు వాగ్దేవి అనుగ్రహం.. సర్వ విద్యలయందు విజయం పొందుతారన్నారు. మూలానక్షత్రం నుండి విజయదశమి వరకు విశేష పుణ్య దినాలుగా భావించి శ్రీ దుర్గమ్మను ఆరాధిస్తారని.. భక్తజనుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించే జ్ఞానప్రదాయిని శ్రీసరస్వతీదేవిగా పేర్కొన్నారు. శ్రీ సరస్వతీదేవి దర్శనం అఖిల విద్యాభ్యుదయ ప్రదాయకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు గురు స్వామి మందడి సుదర్శన్ , శివానంద స్వామి , భక్తులు మహిళలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి.బి. ఎస్. సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ రామకృష్ణ కుమార్తె. విహాసిని నీట్ పరీక్షల్లో 531 మార్కులు సాధించి ఉమ్మడి.అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలోఎంబిబిఎస్ సీటు సాధించిన ఈ సందర్భంగా మండల కేంద్రంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. హాసినిని శాలువాలతో సన్మానించి అభినందించారు. వైద్య విద్యలో ఉన్నతంగా రాణించి. మంచి పేరు తెచ్చుకొని పేద ప్రజలకు వైద్యానికి సహాయపడాలని ఆకాంక్షించారు. సన్మానించిన. వారిలో మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి. సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ .బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి. ప్రభాకర్. జంగయ్య. రవి గౌడ్. శ్రీను అశోక్ నాగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### - బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూర్ జానకి



**చారకొండ మేజర్ న్యూస్ :** మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూర్ జానకి అన్నారు. గురువారం మండలంలో తుర్కలపల్లి , సారబండ తండా గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరు జానకి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలతో అన్నారు. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని నేటికీ మండలంలో 4 వేలు సభ్యత్వం చేయించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రారెడ్డి పగడాల శ్రీరామ్, మహేష్ రెడ్డి, సందీప్, కృష్ణ, జ్యోతి, శరత్ బిజెపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తుల డీఏలు, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

### - ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లులను ఎప్పుడూ మంజూరు చేస్తారని ఎదురు చూస్తున్నారని ప్రభుత్వ వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్ గురువారం ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కారం చేయకుండా మొదటితేదీనే జీతాలు ఇస్తున్నామన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను తొక్కిపెట్టి మనది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రకటనలు ప్రశ్నించారు. పదోన్నతులు. బదిలీలు పారదర్శకంగా చేసినప్పటికీ సగటు ఉద్యోగి, పెన్షనర్ చూసేది డీఏ మాత్రమేనని పేర్కొన్నారు. ఉద్యోగులకు తీపికబురు అంటూ జూన్ 2, దసరా, దీపావళి పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే ఉద్యోగస్తుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసి దోచుకోవడానికి హిందువులే దొరికారా..?

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** ఆర్టీసి దోచుకోవడానికి హిందువులే దొరికారా అని నారాయణపేట జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. మిగతా మతాల వారి పండుగలకు రాయితీలు ఇచ్చే ఆర్టీసి హిందువుల పండుగలు మాత్రమే స్పెషల్ బస్సుల పేరిట 50 శాతం చార్జీలు పెంచి దోచుకోవడం దారుణమని అన్నారు. ఆర్టీసి కేవలం హిందువులచార్జీలతోనే సంస్థను నడిపిస్తున్నట్లు కనిపిస్తున్నదని మండిపడ్డారు. మిగతా మతాల పండుగలకు రాయితీలు ఇచ్చి హిందువుల పండగలకు చార్జీలు పెంచడం ఇదెక్కడి సెక్యులరిజమని ప్రశ్నించారు. పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని అన్ని పండుగలను సమానంగా చూడాలని హితవు పలికారు.

# 99 ఏళ్ల వయస్సు వారికి శాస్త్ర చికిత్స చేశాం

### - కీళ్ల నొప్పులపై సమస్యపై ఆందోళన వద్దు - మోకాళ్ళ నొప్పుల వైద్య నిపుణులు డాక్టర్ కేజే రెడ్డి






**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్వీఎస్ ఆసుపత్రిలో 85 సంవత్సరాల నుండి 99 సంవత్సరాల వయసు వారికి సైతం మోకాళ్ళ నొప్పుల శాస్త్రాచికిత్సను విజయవంతంగా చేశామని ప్రముఖ మోకాళ్ళ నొప్పుల శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ కేజే రెడ్డి అన్నారు. గురువారం వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఎస్వీఎస్ ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన వాక్తాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజల్లో కీళ్ల నొప్పుల సమస్యపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా వరల్డ్ ఆర్థరైటిస్ డే నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో సుమారు 7 కోట్ల మంది మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇది సహజమైన సమస్యగా దూసుకొస్తుందన్నారు. మోకాళ్ల నొప్పుల సమస్య పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వైద్యులు పరీక్ష నిర్వహించిన తర్వాత అత్యవసరమైతేనే ఆపరేషన్ చేస్తారని చెప్పారు. ఇంజక్షన్ల ద్వారా కూడా నయం అయ్యే అవకాశం ఉందన్నారు. ఆర్థోపెడిక్ వైద్యులు ఇచ్చిన మందులు వాడటంతో పాటు రోజువారీగా 45 నిమిషాలు నడవటం వల్ల సమస్య నుంచి బయటపడవచ్చు అన్నారు. ఎస్వీఎస్ ఆసుపత్రికి చికిత్సల కోసం వచ్చే ప్రతి ఒక్కరికి అన్ని రకాల వసతులతో, అదునాతనమైన వైద్య సేవలు అందిస్తున్నామని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు, ఉమ్మడి జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 11 సంవత్సరాల క్రితం ఎస్వీఎస్ ఆసుపత్రిలో రెండు మోకాల్లకు ఆపరేషన్ చేయించుకుని చాలా ఆరోగ్యంగా అన్ని పనులు చేసుకోగలుగుతున్నానని కృష్ణారెడ్డి తెలిపారు. వాక్తాన్ పాల్గొన్న వారిలో 85 సంవత్సరాల వెంకటలక్ష్మికి ప్రథమ, ఆసుపత్రి నిర్వాహకులు రామ్ రెడ్డికి ద్వితీయ, మరొకరికి తృతీయ బహుమతిగా మెమొంటోలు ఇచ్చి అభినందించారు. ఆస్పత్రి వైద్య బృందము, మెడికల్ కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విదేశాల నుంచి తిరిగి వస్తున్నారు. 99 ఏళ్ల వయసు వారికి ఆపరేషన్ చేశాము. ఉమ్మడి జిల్లాల ప్రజల నుంచి ప్రశంసలు ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తరణ వాగ్దానంలో పాల్గొన్న వారికి అభినందనలు మోకాళ్ళ నొప్పులు సహజం రోజువారి నడకతో ప్రయోజనమన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ న్యాయ విజ్ఞాన సదస్సు

### - కార్యక్రమం నిర్వహించిన సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జి. శ్రీనివాస్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రమైన గవర్నమెంట్ హాస్పిటల్ లో జరిగిన మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జి. శ్రీనివాస్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజూ, మానసిక ఆరోగ్యాన్ని సార్వత్రిక మానవ హక్కుగా సమర్థింధం మరియు అందరూ కలిసి అభివృద్ధి చెందగల ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించుకుందాం. మానసిక ఆరోగ్యం మానవాళికి చాలా ముఖ్యమైనది, ఇది సంతృప్తికరమైన జీవితాలను గడపడానికి సహకరించడానికి అనుమతిస్తుంది. చిన్న పిల్లలకు సెల్ ఫోన్స్ ఇవ్వరాదు - సెల్ ఫోన్లలో మంచి, చెడు రెండు ఉంటాలు అక్సిడెంట్, మరియు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మనం డిప్రెషన్కు కావడం జరుగుతూయింది. కావున అది కూడా మనం మానసిక సమస్య అవుతుంది. మనం పిల్లలకు సైతాన్స్ నుంచి దూరం ఉంచడం మంచింది. ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది మంది వ్యక్తులలో ఒకరు మానసిక ఆరోగ్య పరిస్థితితో జీవిస్తున్నారు, మహిళలు యువకులు అసమానంగా ప్రభావితం అవుతున్నారు. ప్రభావితమైన నలుగురిలో ముగ్గురికి తగిన చికిత్స అందదు - లేదా ఎటువంటి సంరక్షణ లేదు. మరియు చాలామంది కళంకం మరియు వివక్షను ఎదుర్కొంటారు. “మన మనస్సు, మన హక్కు” ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అనేది జ్ఞానాన్ని మెరుగుపరచడానికి, అవగాహన పెంచడానికి సార్వత్రిక మానవ హక్కుగా ప్రతి ఒక్కరి మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే మరియు రక్షించే చర్యలను నడపడానికి ‘మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు” మానసిక ఆరోగ్యం ప్రజలందరికీ ప్రాథమిక మానవ హక్కు. ప్రతి ఒక్కరూ, ఎవరు మరియు ఎక్కడ ఉన్నా, మానసిక ఆరోగ్యం యొక్క అత్యున్నత స్థాయిని పొందే హక్కు ఉంది. ఇందులో మానసిక ఆరోగ్య ప్రమాదాల నుండి రక్షించబడే హక్కు, అందుబాటులో ఉండే, ఆమోదయోగ్యమైన మరియు మంచి నాణ్యమైన సంరక్షణ హక్కు సమాజంలో స్వేచ్ఛ, స్వతంత్రం చేర్చుకునే హక్కు ఉన్నాయి. మంచి మానసిక ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనది అని ఈసందర్భనగా తెలిపారు. తదుపరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఈ నెల 09 తారీఖున టోల్-ఫ్రీ లీగల్ ఎయిడ్ హెల్ప్‌లైన్ 15100 నంబర్‌ను డిస్ప్లే బోర్డు స్టిక్కర్ ఆవిష్కరణ చేసిన ప్రకారం సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న నోటీస్ బోర్డు లో టోల్-ఫ్రీ లీగల్ ఎయిడ్ హెల్ప్‌లైన్ 15100 నంబర్‌ను డిస్ప్లే బోర్డు స్టిక్కర్ అతికించారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉచిత సలహాలకైనా, సందేహాలకైనా, ఏదేని న్యాయ సహాయం కోసమైనా, ఉచిత న్యాయ సలహాలు, సందేహాలను మరింత సమాచారం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ నాగేశ్వరి, మరియు జీవన్ కుమార్ ఆర్ఎంఓ రమ్య శ్రీ మరియు ఫసియుద్దీన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు పారాలీగల్ వాలంటీర్స్ శారదా, రూపిక తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు రాజకీయాలకు జిల్లెల ఆదిత్య రెడ్డి సేవలు అవసరం

### - ఘనంగా జిల్లెల ఆదిత్య జన్మదిన వేడుకలు

### - ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన పెద్దమందడి కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** భవిష్యత్తు రాజకీయాలకు యువ నేత ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సేవలు ఎంతో అవసరమని మండల కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు జిల్లాల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలను పెద్దమందడి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కుమారుడు జిల్లెల్ల ఆదిత్య రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పలు సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, మాజీ సర్పంచ్ మణిగిల రవీందర్ రెడ్డి, దొడగుంటపల్లి రాఘవేంద్ర రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చట్టాలను వినియోగించుకోవాలి

### - బాలనాగయ్య చీఫ్ లిగలే డిఫెన్స్ కౌన్సిల్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తద్వారా సమ సమాజం నిర్మాణం రూపం దిద్దుకుంటుందని లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాలా నాగయ్య అన్నారు. గురువారం వనపర్తి పట్టణ సమీపంలో శ్రీనివాస్ పురం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పేద, మహిళ ,వృద్ధుల తదితర వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు ప్రవేశపెట్టారని అవసరమైనవారు ఈ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదులు డి. కృష్ణయ్య ,ఎం. ఆంజనేయులు ,ఎం.రఘు ,సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత మహిళా చట్టాలు గృహహింస, ఫోక్సో, తదితర చట్టాలపై మాట్లాడి అవగాహన కల్పించారు . కార్యక్రమంలో లోక్ అదాల సంస్థ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయము



**గోపాలపేట మేజర్ మ్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన దాసరి వెనిగళ్ళ సాలెమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం కింద పంపించడంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న టౌన్ ఉపాధ్యక్షుడు మంగ దొడ్డి నాగ శేషు యాదవ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొని వెంకటేష్ నాయకులు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వెంకటయ్య శాంతయ్య తెలుగు బాలయ్య వెంకటేష్ శివాని శ్రీరాములు బైండ్ల భాస్కర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆయుధ పూజ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ ఏఈ జానకిరామ్ నాయక్ ఆధ్వర్యంలో ఆయుద పూజ నిర్వహించారు. లైన్మెన్ శేఖర్, శ్రీను, తిమ్మాయిపల్లి అసిస్టెంట్ లైన్మేన్ బాలునాయక్, వెంకటయ్య, జూనియర్ లైన్మేన్ చందులాల్, చారకొండ కట్టర్స్ శ్రీశైలం, ఆపరేటర్లు దయాకర్, మహేష్, రాజేష్, గణేష్ రవి, కాటం గౌడ్ పాల్గొన్నారు.

## దేవరకద్రలో లారీ ఢీకొని 70 గోర్లు మృతి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామ సమీపంలో లారీ ఢీకొని 70 గోర్లు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గొర్ల కాపరులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ముష్టి పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య పోలయ్య అనే గొర్ల కాపరులు జడ్చర్ల దగ్గర ఉన్న తమ గొర్రె లను 400 గొర్లను తీసుకొని వారి గ్రామానికి వెళుతుండగా దేవరకద్ర మండలం గోపులాపూర్ గ్రామ సమీపంలో హైదరాబాద్ రాయచూర్ వెళ్తున్న రోడ్డుపై వెళు తున్నటువంటి గొర్ల పై లారీ ఎక్కించగా దాదాపు 70 గోర్లు మృతి చెందిన మృతి చెందాయి దీంతో లారీ డ్రైవర్ లారీ లారీని గొర్లపై వదిలిపెట్టి నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి పోలీస్ స్టేషన్లో లొంగిపోయారు దీంతో రోడ్డుపై అటు ఇటు దాదాపు అర్ధగంట పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని లారీని పక్కకు తీసి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో ప్రకృతిని పువ్వులను దేవతలుగా కొలుస్తూ తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మ సంబరాలు కొన్నూరు ముంగిల్లలోకి వచ్చేసాయి. సబ్బండ వర్గాలు ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ అంగరంగ వైభవంగా నిర్వహించే పూల పండుగ దుర్గా నవరాత్రుల తో పాటు కొనసాగే ఈ వేడుకలను తమ పుట్టింట్లో జరుపుకోవడానికి మహిళలు గ్రామానికి చేరుకున్నారు. అశ్వయుగ మాసంలో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. అక్టోబర్ 2న మొదలుకొని అక్టోబర్ 10న దుర్గాష్టమితో ముగియ నున్నాయి. ఈపూల పండుగలో మహిళలు, అమ్మాయిలు, రంగురంగుల పూలతో బతుకమ్మను త్రికోణాకారంలో అలంకరించి ఆ బతుకమ్మను చూస్తూ చప్పట్లతో చరుస్తూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. తీరొక్క పూలతో ఊరంతా పండుగ వాతావరణంలో మహిళా సంఘాలు పెద్ద పాల్గొన్నారు. మునుపెన్నడూ లేని విదంగా ఈసారి బతుకమ్మ పండుగను ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినందుకు మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, వారికికృతజ్ఞతలు తెలిపారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లో సాధారణ కాన్పుల గది వద్ద ఆయుధ పూజ నిర్వహించారు, అనంతరం సద్దుల బతుకమ్మ పండుగను ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైద్యులు యశోద భాయ్, సుష్మ, స్వప్న, నర్సింగ్ ఆఫీసర్స్, నాలుగో తరగతి సిబ్బంది, పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌకులో భారత జాతీయ మహిళా సమాఖ్య (సిపిఐ అనుబంధఎన్ఎఫ్ఐ ఐడబ్ల్యూ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను సిపిఐ ఆఫీస్ నుంచి ప్రదర్శనగా తెచ్చి అంబేద్కర్ చౌక్ లో ఉంచి చుట్టు తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ బొడ్డెమ్మలు కొట్టారు. నృత్యాలు చేశారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు యత్తం మహేష్ మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. అయితే బతుకమ్మను దేవతగా కొలిచే తెలంగాణలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు మానభంగాలు జరగటం దారుణం అన్నారు. చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. భారతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గీత, సెకండ్ ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి, ఎన్ఎఫ్ ఐ డబ్ల్యు పట్టణ అధ్యక్షులు జయమ్మ, నాయకులు శిరీష, జయశ్రీ, సునీత, ప్రవళిక, వెంకటమ్మ, రాధ, స్పందన పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని క్షీరలింగేశ్వర స్వామి మఠ దేవాలయ ప్రాంగణంలో గురువారం వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళలు తీరొక్క పూలతో రకరకాల ఆకృతులతో బతుకమ్మలను పేర్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఆనంతరం మహిళలు,చిన్నారులు బతుకమ్మల చూట్టు బొడ్డెమ్మలు వేస్తూ ఆట పాటలతో నృత్యాలు చేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే బతుకమ్మల చూట్టు ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. మండల ప్రజలకు బతుకమ్మ, దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఊరెగింపుగా బతుకమ్మలను తీసుకెళ్లి కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్ ,మాజీ సర్పంచ్ వై. శివప్ప, రామకృష్ణ ధని, సంగప్ప, అమర్ కుమార్ దీక్షిత్, మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.












**కోస్గి మేజర్ న్యూస్::** సద్దుల బతుకమ్మ సంబరాలు గుండు మాల్ మండల పరిధిలోని బోగారం గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక రంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారుచేసి అనంతరం ఆటపాటలు ఆడి పాడి స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బాలమణి, సమంత, నీరజ, సుచరిత, మణిమాల, నిర్మల లతోపాటు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోలు రాము నియామకం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ జిల్లా కేంద్రంగా బుధవారం ఓ ప్రయివేట్ బంకెట్ హాల్లో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్(%దీూఖీ%) తెలంగాణ రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయొక్క %దీూఖీ% రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్(%దీూఖీ%) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోలు రాము ను నియమిస్తూ,%దీూఖీ% వ్యవస్థాపకులు గౌ.పిడమర్తి రవి %దీూఖీ% రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. నియామక పత్రం అందుకున్న అనంతరం %దీూఖీ% తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలు రాము మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉన్నతమైన భాధ్యత అప్పగించిన, %దీూఖీ% వ్యవస్థాపకులు పిడమర్తి రవి కి %దీూఖీ% రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా %దీూఖీ% బలోపేతానికై క్రమశిక్షణతో బహుజన విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,ప్రభుత్వ విద్యా విధానం బలోపేతానికై, విద్యా కాషాయికరణకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యామాలు చేపడతామని ఆయన తెలియజేశారు.

## చరిత్రలో నిలిచిపోయిన ఆదర్శప్రాయుడు రతన్ టాటా

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు చర్లపల్లి శేఖర్ రెడ్డి



**కొత్తకోట మేజర్‌న్యూస్:** భారతదేశ పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా సమాజానికి సేవలు అందించిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని.. ఆయన మరణం సమాజానికి తీరని లోటుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చర్లపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని..పారిశ్రామిక రంగానికి కాకుండా, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన హయాంలో టాటాను భారతదేశపు ఉనికిని అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారని..టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందని, ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఎమ్మెనోనిపల్లి మాజీ సర్పంచ్ భారతి సచిన్ ను అభినందించిన డిపిఓ కృష్ణ



**ధన్వాడ మేజర్‌న్యూస్:** నారా యణపేట జిల్లా డీపీవో క్రిష్ణ ధన్వాడ మండలం యంనోని పల్లి గ్రామంలో పర్యటించి నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం మరియు అంగన్వాడీ భననాన్ని పరిశీ లించి గ్రామ మాజీ సర్పంచ్ భారతి సచిన్ ను అభినందించడం జరిగింది. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామంలోని సీసీ రోడ్డులను, డ్రైనేజీలను చూసి పంచాయతీ కార్యదర్శిని మరియు పారిశుద్ధ్య కార్మికులను మెచ్చుకోవడం జరిగింది. ఇంకాగ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే రాతపూ ర్వకంగా రాసి ఇవ్వమని చెప్పడం జరిగింది తాను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.

## నిమ్స్ అనుసంధాన అధికారిగా అన్నాసాగర్ రాంబాబు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన రాంబాబు పంజా గుట్ట నిమ్స్ ఆసు పత్రి అనుసంధాన అధికారి ( లైజన్ అఫీసర్)గా నియమిస్తూ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహించిన ఆయన ఇటీ వల పదవీ విరమణ పొందారు. ఆయన్ను ఏడాదిపాటు ఒప్పంద ప్రాతిపదికన నియమించా రు. ప్రభుత్వానికి, ఆసుపత్రికి మధ్య అనుసం ధాన అధికారిగా వ్యవహరించనున్నారు.

## ప్రమాద భరింతంగా ఉన్న పత్తికూలీల ప్రయాణం : చలానాలు వేసిన మారని వాహన డ్రైవర్స్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** అధిక కూలీలకోసం ధన్వాడ మండల సమీప మండలనుండి పత్తి కూలీలు వాహనముల పైన అధికసంఖ్యలో వచ్చి ప్రమాదలకు గురి అవుతున్నారు. సమర్థ్యనికి మించి బులోరా, ఆటో, జిప్పులలో మొదలగు వాహనములలో ఎరుక్కిరుకుగా కూర్చుని ప్రమాదలకు గురి అవుతున్నారు. ఎన్ని సార్లు చాలానులు వేసిన వారి తీరు మారడం లేదు అని యస్ ఐ రమేష్ తెలిపారు.ఇట్టి విషయంలో ధన్వాడ ముదిరాజు యూవకులు అయినటువంటి వల్క్ ఆనంద్ ముదిరాజ్, గుండ్లకుంట రాములు, పులిమామిడి రాములు, ములింటి బాల్చందర్, ములింటి రాంచందర్, మైణిక్యాల శ్రీనివాస్, గువాలిపల్లి బాలస్వామి, సంద బాలస్వామి, మణిగిరి శ్రీనివాస్ తదితరులు అధికసంఖ్యలో ఒకే వాహనములో కూలీలు వెళ్లరద్దని ప్రమాదల గురించి వివరించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పేదింటి ఆడపడుచులకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల ఆర్థిక సహాయం చేసేందుకు సిద్దంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదల కుటుంబాలకు పెళ్ళిళ్ళు భారం కాకుడదని కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పేరిట చెక్కుల పంపిణి చేయడం జరుగుతుందన్నారు. గురువారం మహబూబ్‌నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి 120 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మహిళ అభ్యున్నతికి ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. రానున్న రోజుల్లో 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. మీ సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతు తెలిపాలి అని కోరారు. ఈ సందర్భంగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్లు మోతిలాల్, రబియా అంజద్, పాషా, రషెద్, జాజి మొగ్గ నర్సింహులు, మోసిన్, చెన్న వీరయ్య, ఏడ్పుల నాగరాజు, పోతన్ పల్లి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజీ లైఫ్‌లో ప్రతి ఒక్కరూ విధులతో పాటు ఆరోగ్యం పై దృష్టి సారించాలి

### - ఆహారపు అలవాట్లు జీవనశైలి పై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు తమ విధులతో పాటు, ఆరోగ్యం పైనా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.గురువారం జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి హాలులో ఐ డి ఓ సి లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేసారు. ఆరోగ్యం, దాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను, జీవనశైలి, ఆహారపు అలవాట్లను తెలుపుతూ చక్కటి ప్రెజెంటేషన్ ఇచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. నిత్యం వ్యాయామం కోసం కొంత సమయాన్ని కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏదైనా చేయగలమని సూచించారు. ఇప్పుడు మనం అవలంబించే అలవాట్లే వృద్ధాప్యంలో మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని చెప్పారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో ఉండే ఒత్తిడులను ఎదుర్కొనేందుకు ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మేరకు జిల్లా కేంద్రంలోని పరమా రెడ్డి కాలనీలో షీ టీం పోలీసులు మహిళల పై చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, వేధింపులకు గురైతే మహిళలు ఏ విధంగా పోలీసులను సంప్రదించాలి అని, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు ఇలా పలు సామాజిక అంశాలపై కాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ... మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన లైంగిక వేధింపులకు గురైన, సెల్ఫోన్ ద్వారా అనుచిత మెసేజ్లు చేసి వేధించిన షి టీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల, దొంగతనాల పట్ల ప్రజలు కాలనీలలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణమే సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, శిరీష, చెన్న రెడ్డి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ కానుకగా నాలుగు డిఏలు ప్రకటించాలి

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న నాలుగు డిఏలను తక్షణమే ప్రకటించాలని %ూ=ుఖ% తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు %=%. రాముడు నాయక్ డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావడంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని ఆయన కొనియాడారు. ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను నిరాశపరచోద్దని ఆయన ప్రజా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనేక పెండింగ్ సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మా కోరికను మన్నించి దసరా కానుకగా డి ఎ లను ప్రకటించాలని తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ రాముడు నాయక్, అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో సందడి చేసిన జబర్దస్త్ నటులు

### - హాసిని లేడీస్ ఎంపోరియం షాపును ప్రారంభించిన సునామీ సుధాకర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ డిపో పెట్రోల్ పంపు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన హాసిని లేడీస్ ఎంపోరియం షాపును జబర్దస్త్ నటుడు సునామీ సుధాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మచారి సినీ నటులు శ్రీగిరి, దేవరాజ్ పాలమూరు, యాపర్ల రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా జబర్దస్త్ నటుడు సునామీ సుధాకర్ మాట్లాడుతూ నేను కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసినేనని, నన్ను అభిమానించి ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్ళకు పాదాభివందనం చేస్తున్నానన్నారు. షాపు ప్రారంభోత్సవానికి రావాలని సినీ నిర్మాత రాచాల ఫోన్ చేసి చెప్పిన వెంటనే బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికి అన్నీ వదులుకుని ఇక్కడికి వచ్చానని, ఇంత మంచి కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించిన రాచాల కు, షాపు నిర్వాహకురాలు ప్రియాంక కి ఘన స్వాగతం పలికిన వనపర్తి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జబర్దస్త్ నటులు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న యువత భారీ సంఖ్యలో హజరు కావటంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. అభిమానులు వారితో పోటీ పడి సెల్ఫీలు దిగారు.

## రాష్ట్రంలో పేరు మోసిన సంస్థ ఎస్వీఎస్

### - ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్వీఎస్ ఆసుపత్రి సేవలవల్ల రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ కీళ్లనొప్పుల దినోత్సవం సందర్భంగా ఎస్వీఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన వాక్ టాన్ను పద్మావతి కాలని కమాన్ వద్ద ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్వీఎస్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు మోకాళ్ళ నొప్పులకు శాస్త్ర చికిత్స అందించడం వల్ల ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎంతో సౌకర్య వంతంగా ఉందన్నారు. అధునాతన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆహారపలవాట్లలో మార్పు రావడం, పోషకాహారం లోపం వల్ల మోకాళ్ళ నొప్పుల బారిన పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, తక్కువ వయసు ఉన్న యువత కూడా మోకాళ్ల నొప్పుల బారిన పడటం ఆందోళన కలిగిస్తుందన్నారు. రోజువారీగా వ్యాయామం చేయడం, కనీసం 40 నిమిషాల నడకతో ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయన్నారు. అనంతరం ఎస్వీఎస్ యాజమాన్యం కేజే రెడ్డి, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి వైద్య బృందాన్ని అభినందించారు.

## నిత్యవసర దుకాణాలో అధికారులు ఆకాస్మిక తనిఖీలు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నిత్యవసర వస్తువుల దుకాణాలో ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు..అనే సమాచారం మేరకు జిల్లా తూనికలు కొలతల అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పలు కిరాణా దుకాణాల్లో అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యాపార సంస్థల తనిఖీల్లో భాగంగా ఏ కిరాణా షాపులోనూ ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు అమ్మకాలు కొనసాగడం లేదని నిర్ధారించుకున్నట్లుగాను.. ఒక్క కిరణం షాపులో ప్యాకేజ్ కామోడీటీస్ (పీసీ) చట్టం ప్రకారం ప్యాకేజ్ పై ఎమ్మార్పీ లేనందున కేసు నమోదు చేసి 5000 రూపాయలు అపరాధ రుసుము విధించినట్లుగా పేర్కొన్నారు. ఈ తనిఖీలలో తూనికలు కొలతల అధికారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ పట్టివేత




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో భీమప్ప సొంత ఊరు కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా, మద్కల్ గ్రామానికి చెందిన వ్యక్తి గోపాల్పేట్ కాలనీ నారాయణపేట టౌన్ లోని రేకుల షెడ్డులో పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, పేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 16 పీడీఎస్ రైస్ బాగ్స్, 7.73 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి కాలప్ప పంచనామ అనంతరం భీమప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఎవరికైనా అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎఎస్ఐ హెచ్చరించారు.

# గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ప్రాణరక్షణకు ప్రత్యేక కిట్లు - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** తమ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని , వారి ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ ప్రొహెబిషన్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచాల'ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడంతో పాటుగా గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయనిరీతిలో గీత కార్మికుల ప్రాణ రక్షణ కోసం రక్షణ కవచాలను కూడా అందిస్తోందని తెలిపారు. ఈ కారణంగానే అనారోగ్యంతో ఉన్న గీత కార్మికులు కండ్లు తిరిగి చెట్ల మీద నుంచి జారిపోయినా, ప్రమాదవశాత్తు చెట్ల నుంచి కిందకు పడిపోయి మరణించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. చెట్లపై నుంచి పడిపోయిన కారణంగా అనేక మంది గీత కార్మికులు ప్రాణాలను కోల్పోతున్నారనే విషయాన్ని గమనించిన తమ ప్రభుత్వం వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలను చేపట్టిందని వెల్లడించారు. గీత కార్మికులకు ప్రస్తుతం ప్రత్యేకంగా అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాల ద్వారా కార్మికులు సులభంగా చెట్లను ఎక్కగలగడంతో పాటుగా ప్రమాదవశాత్తు చెట్ల మీద నుంచి కిందకు పడిపోయే ప్రమాదం ఉండదని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కిట్ ధరించిన గీత కార్మికుడు ఎవరైనా ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారిపోయినా కిందకు పడిపోకుండా ఆ కిట్ అతన్ని కాపాడుతుందని వివరించారు. ఈ కిట్ వినియోగంపై ప్రభుత్వం కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ నుంచి కల్లు గీత కార్మికులుగా లైసెన్స్ పొందిన వారికి మాత్రమే ఈ కిట్లను అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో గీత కార్మికులందరికీ ఈ కిట్లు అందేలా చూస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఇందిర,ఎక్సైజ్ శాఖ ఎస్ఐ నాగరాజు, బాదేపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలి

## - జిల్లా పోలీసు సాయుధల ఆయుధ పూజ - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆకాంక్షించారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా 8వ రోజు అయిన దుర్గాష్టమి రోజు విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ దంపతులు సతిసమేతంగా కలిసి జిల్లా పోలీసు ఆయుదాలకు, వాహనాలకు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని బ్రాహ్మణులు మంత్రోచ్చారణాలతో పూజలు చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు వాహనాలకు పూజలు నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమసేవలు అందించి మంచిపే రు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ, కోరారు. అదేవిధంగా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, సాయదదళ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, వనపర్తి సీఐ, నాగభూషణరావు, వనపర్తి పట్టణ ఎస్సైలు , జయన్న,రామరాజు, మరియు స్పెషల్ బ్రాండ్ ఎస్సైలు, నరేష్, శివ కుమార్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, సురేందర్, మగ్దూం బారి, సాయుధ దళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్కేలాపూర్‌కు ఆర్టిసి బస్సు ప్రారంభం

### - బస్సును నడిపిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఖిల్లా ఘనపురం మండలం మీదుగా సల్కలాపురం గ్రామానికి వనపర్తి ఆర్టిసి బస్సును పున: గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రారంభించారు హైదరాబాద్ వెళ్లేందుకు గ్రామీణ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ఖిల్లా ఘనపురం మండల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వనపర్తి ఆర్టీసీ డిపో నుంచి ఖిల్లా గణపురం సల్కెలాపూర్ మీదుగా హైదరాబాద్ కు బస్సు సర్వీసును ఏర్పాటు చేయించారు గురువారం బస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తానే స్వయంగా బస్సు నడిపారు. ఎమ్మెల్యేనే స్వయంగా బస్సు నడుపుతున్నాడని తెలుసుకున్న ప్రజలు ఎమ్మెల్యే బస్సు నడపడానికి చూసి ఆశ్చర్యొక్తుయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామీణ ప్రజలకు రవాణా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757